విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

తరగతి : 10వ సమయము : 1.30 గం॥

విషయం : తెలుగు **WORK SHEET - 2** మార్కులు : 30

**I. ఈ క్రింది పద్యములను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. 5×1 = 5**

తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టదా ! గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ.

1) ఎవరి మీద దయ కలిగి ఉండాలి?

2) చెదలు ఎక్కడ పుట్టి గిట్టుతుంది?

3) దయలేని కుమారుడిని కవి దేనితో పోల్చాడు?

4) ఈ పద్యాన్ని రచించిన కవి ఎవరు?

5) ఈ పద్యంలోని మకుటం ఏది?

**II. 6) పల్లెవాసులకు జీవనోపాధి అవసరం. దానికోసం పట్టణాలకు వలస వెళుతున్నారు. పల్లెటూరి వాతావరణం మనోహరంగా ఉంటుంది. ఈ వాక్యాల్లోని గుణసంధిని గుర్తించి రాయండి. 1×1= 1**

**III. ఈ క్రింది లఘు ప్రశ్నలకు సమాధానం రాయండి. 7×2= 14**

7) జనజీవనాన్ని కళ్ళకు కట్టినట్లు రచనలు చేసిన "గోరంతదీపాలు" పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.

8) మా ప్రయత్నం పాఠ్యభాగ ప్రక్రియ గురించి రాయండి.

9) "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.

10) "సామాన్యంగా చరిత్రనిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు" దీనితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

11) ఓదార్పు మాటలతో ధైర్యవచనాలు పలికిన "త్రిజట" పాత్రస్వభావాన్ని రాయండి.

12) అన్నకు భయపడి ఋష్యమూక పర్వతంపై నివశించిన సుగ్రీవుని గురించి రాయండి.

13) "నీ చేతిలో చావడం కంటే రాముని చేతిలో మరణిస్తే పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయి" అని పలికిన మారీచుని మాటలను బట్టి నీవు ఏమి గ్రహించావు.

**IV. ఈ క్రింది గద్యవ్యాస ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి. 1×5= 5**

14) కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి.

**V. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సృజనాత్మకంగా సమాధానం రాయండి. 1×5= 5**

15) జంతుసంరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రాన్ని తయారుచేయండి.

(లేదా)

"జానపదుని జాబు" పాఠం ఆధారంగా నినాదాలు, సూక్తులు రాయండి.